GSTIN:36FDKPS1308P1ZX

టీ-మీడియా

సామాజికం ... ప్రజల పక్షం...

ఈపేపర్, www.tmedia.net.in | యూట్యూబ్ ఫేస్‌బుక్ ఎక్స్ ఇన్‌స్టాగ్రామ్

వార్తలు | వీడియోలు | ఫోటోలు | ఇంటర్వ్యూలు | ప్రజా సమస్యలు | ప్రత్యేక కథనాలు | విశ్లేషణలు

బుధవారం 07/10/2026 టీమీడియా మెయిన్ ఎడిషన్ ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

ఏ పార్టీ భేటీకి సమయం కోరలేదు: ఈసీ



టీ మీడియా, అక్టోబర్6, ఢిల్లీ బ్యూరో: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దిల్లీలో చేపట్టిన ధర్నాపై కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటన విడుదల చేసింది. సాయంత్రం 4 గంటల వరకు ఏ రాజకీయ పార్టీ కూడా భేటీకి సమయం కోరలేదని స్పష్టం చేసింది. ఎన్నికల సంఘాన్ని కలవాలంటే అధికారిక ప్రతినిధి ద్వారా ముందుగా అపాయింట్‌మెంట్ కోరాలని పేర్కొంది. ఇరు పక్షాల పరస్పర అంగీకారంతో భేటీ సమయం ఖరారు చేయడం గతేడాది నిర్దేశించిన విధానమని తెలిపింది.ఎంపీలతో పార్లమెంట్ అనెక్స్‌లో భేటీ నిర్వహించాలని కాంగ్రెస్ నుంచి ప్రతిపాదన వచ్చిందన్న ఈసీ ఆ ప్రతిపాదన అసాధారణమైనదని స్పష్టం చేసింది. ఎంపీల వినతిపత్రం స్వీకరించేందుకు సీనియర్ అధికారిని పంపుతామని తేల్చిచెప్పింది. తమ ప్రతిపాదనను ఎంపీలు తిరస్కరించారని వివరించింది. రాజకీయ పార్టీలు ఎప్పుడైనా తమను కలిసేందుకు కోరవచ్చన్న ఎన్నికల సంఘం సౌకర్యాన్ని బట్టి భేటీ తేది, సమయాన్ని నిర్ణయిస్తామని వెల్లడించింది.

విపక్షాల 'సేవ్ డెమొక్రసీ' పాదయాత్ర

రోడ్డుపై బైఠాయించిన ఎంపీలు | రాహుల్, ప్రియాంక అరెస్ట్



టీ మీడియా, అక్టోబర్6, ఢిల్లీ బ్యూరో : ఓటు చోరీ అంశం, సీఈసీ ఏకపక్ష నిర్ణయాలపై రగులుతున్న విపక్షాలు ఈసీ ముట్టడికి దిగాయి. సేవ్ డెమోక్రసీ పేరుతో పార్లమెంట్ నుంచి నిర్వచన్ సదన్ వరకు విపక్ష ఎంపీలు భారీ పాదయాత్ర చేపట్టారు. ఏకంగా 13 కోట్ల ఓట్లను గల్లంతు చేశారని ఆరోపిస్తున్న విపక్షాలు, సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌తో పాటు ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశాయి.ర్యాలీలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంకా గాంధీ, జైరాం రమేశ్ సహా పలువురు విపక్ష నేతలు పాల్గొన్నారు. చేతుల్లో భారీ బ్యానర్లు పట్టుకుని నినాదాలు చేస్తూ దూసుకెళ్లారు. నీతి ఆయోగ్ ఆఫీస్ వద్ద పోలీసులు అడ్డుకోవడంతో రోడ్డుపైనే బైఠాయించారు. కేంద్ర ప్రభుత్వానికి, జ్ఞానేశ్ కుమార్?కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాహుల్ తదితరులు బారికేడ్లు ఎక్కిమరీ ముందుకు వెళ్లే ప్రయత్నం చేశారు. ఆ తర్వాత రాహుల్?, ప్రియాంక సహా పలువురు కాంగ్రెస్ నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. బస్సులో తరలించారు.



'ఇక చాలు బ్రో' : రాహుల్ గాంధీ భారత ప్రధాన ఎన్నికల కమిషనర్? (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్? తన పదవికి రాజీనామా చేయాల్సిందేనని కాంగ్రెస్ (మిగతా 2లో)

ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి ఉత్సవాలు



⏭ సామాన్య భక్తుల కు పెద్దపీట వేస్తాం: మంత్రి ఆనం

టీ మీడియా, అక్టోబర్ 6, విజయవాడ : విజయవాడలో దసరా శరన్నవరాత్రుల సమయంలో సామాన్యులకు పెద్దపీట వేస్తూనే వీవీఐపీల దర్శనాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. దర్శనాలు, పాస్‌లు, భద్రత చర్యలపై ఇవాళ ఆయన విజయవాడలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ నెల 11 నుంచి 20 వరకు ఈ ఉత్సవాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా భక్తుల రద్దీ దృష్ట్యా అధికారులకు పలు సూచనలు చేశారు.ఈసారి ఉత్సవాలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరుకానున్నట్లు ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ఈ నెల 14 అమ్మవారిని రాష్ట్రపతి దర్శించుకుంటారని చెప్పారు అదేవిధంగా 15న పున్నమి ఘాట్‌లో నిర్వహించనున్న జాతీయ సరస్ మేళాలో ఆమె పాల్గొంటారని వివరించారు. రాష్ట్రపతి రాక సమయంలో మినహా మిగిలిన సమయాల్లో అమ్మవారి దర్శనాలు యథావిధిగా కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ సమీక్షకు మంత్రులు అనిత, సత్యకుమార్ యాదవ్?, కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే సుజనా చౌదరి, దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి కన్నబాబు, దేవాదాయశాఖ కమిషనర్ రామచంద్రమోహన్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ, సీపీ రాజశేఖరబాబు తదితరులు హాజరయ్యారు.మరోవైపు దసరా ఉత్సవాలకు వచ్చే భక్తుల కోసం 'దసరా 2026' పేరుతో రూపొందించిన యాప్‌ను గూగుల్ ప్లేస్టోర్‌లో అందుబాటులో ఉంచారు. భక్తులకు అవసరమైన దర్శన వివరాలు, పూజలు, ప్రసాదం, అన్నదానం, పార్కింగ్ (మిగతా 2లో)

విద్యుత్ 'ట్రూ-అప్' ఛార్జీల భారం



⏭ వచ్చే నెల నుంచి పెరగనున్న కరెంట్ బిల్లు

టీ మీడియా, అక్టోబర్ 6, హైదరాబాద్ బ్యూరో: తెలంగాణలో విద్యుత్ వినియోగదారుల నుంచి రూ.5,420.23 కోట్ల ట్రూ-అప్ ఛార్జీలను వసూలు చేసుకునేందుకు డిస్కంలకు తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (టీజీఈఆర్‌సీ) అనుమతినిచ్చింది. ఈ మేరకు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. 2022-23లో విద్యుత్ కొనుగోలుకు అదనంగా ఖర్చు చేసిన సొమ్ముకు 2023-24కు సంబంధించి ఏర్పడే రెవెన్యూ లోటును కలిపి ట్రూ-అప్ పేరుతో మొత్తం రూ.7,635.22 కోట్లను వినియోగదారుల నుంచి వసూలుకు అనుమతించాలని కోరుతూ 2025 నవంబర్ 10న ఎస్పీడీసీఎల్, ఎన్?పీడీసీఎల్? డిస్కంలు తెలంగాణ విద్యుత్? నియంత్రణ మండలిలో పిటిషన్లు (మిగతా 2లో)

ధర ఉడుకుతోంది..



⏭ వంటింటిపై బియ్యం భారం

టీ మీడియా, అక్టోబర్ 6, హైదరాబాద్ బ్యూరో : మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టుగా తయారైంది సామాన్యుడి పరిస్థితి. ఇప్పటికే పప్పులు, నూనెలు, ఉప్పు వంటి నిత్యావసరాల ధరలు భారం మోపుతుండగా.. ఇప్పుడు బియ్యం ధరలు కూడా షాకిస్తున్నాయి. నిన్న మొన్నటి వరకు కిలో రూ.45 నుంచి రూ.50 మధ్య ఉన్న సన్న బియ్యం ధరలు ప్రస్తుతం రూ.80 నుంచి రూ.90 వరకు చేరడం వంటింటి బడ్జెట్‌ను బెంబేలెత్తిస్తోంది. తెలంగాణలో సన్నాల సాగు రికార్డు స్థాయిలో ఉన్నప్పటికీ బియ్యం ధరలు మాత్రం తగ్గకపోవడం వినియోగదారుల్లో ఆందోళన కలిగిస్తోంది. అసలు ఈ ధరలు ఎందుకు పెరుగుతున్నాయి? ఇది సహజమైన పెరుగుదలా? వ్యాపారుల నిల్వల ప్రభావమా? ఎల్‌నినో వంటి వాతావరణ పరిస్థితుల ప్రభావమా? అనే ప్రశ్నలు ఇప్పుడు తెరపైకి వస్తున్నాయి.

రెండేళ్లలోనే భారీగా పెరిగిన ధరలు

మరీ ముఖ్యంగా గత రెండు నెలల్లో బియ్యం ధరలు ఒక్కసారిగా (మిగతా 2లో)

చెట్లు స్తంభాలపై ప్రకటనలు వేస్తే కఠిన చర్యలు



టీ మీడియా, అక్టోబర్ 6, హైదరాబాద్ బ్యూరో: ప్రకటనల నిబంధనలు రాష్ట్రంలో నూతన మార్పులకు శ్రీకారం చుట్టాయి. తాత్కాలిక అలాగే స్థానిక ప్రకటనల ప్రదర్శన కోసం ప్రభుత్వం కఠినమైన మార్గదర్శకాలను అమల్లోకి తెచ్చింది. నిబంధనలను అతిక్రమిస్తే భారీ జరిమానాలు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్నారు.ప్రతి వార్డుకు ఒక నోడల్ అధికారిని కేటాయించి ప్రకటనల స్థలాలను ఖరారు చేయనున్నారు. ఒక్కో వార్డు పరిధిలో 5 నుండి 10 ప్రకటనల కొరకు 25 నుండి 50 ప్రత్యేక స్థలాలను గుర్తిస్తున్నారు. అనధికారిక (మిగతా 2లో)

45 ఎకరాలు ఎక్కడ ఉందో తేల్చండి

⏭ అధికారులను రేవంత్ రెడ్డి ఆదేశం

టీ మీడియా, అక్టోబర్ 6, హైదరాబాద్ బ్యూరో : ఎర్రవల్లి, వెంకటాపురం భూములపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. 2 గ్రామాల్లో సర్వే వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఎర్రవల్లి సర్వే నెంబర్ 325లో రికార్డుల ప్రకారం 388 ఎకరాల భూమి ఉండగా క్షేత్రస్థాయిలో సర్వేలో మాత్రం 343 ఎకరాలు మాత్రమే ఉందని అధికారులు తెలిపారు. మిగతా 45 ఎకరాలు ఎక్కడుందో తేల్చాలని అధికారులను రేవంత్ రెడ్డి ఆదేశించారు.

జూన్ 2లోగా అమరవీరుల కాలనీ

భూమి గుర్తింపు కోసం ఎర్రవల్లి, వెంకటాపురంలో సర్వే నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. రెవెన్యూ రికార్డులు సమర్పించాలని మాజీ సీఎం కేసీఆర్ కుటుంబానికి అధికారులు నోటీసులు



ఇవ్వనున్నారు. సర్వే నెంబర్ 325లో తెలంగాణ అమరవీరుల కాలనీ నిర్మించాలని, అమరవీరుల కుటుంబాలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. కాలనీ నిర్మాణ బాధ్యతలను హౌసింగ్ బోర్డుకు అప్పగించాలని సూచించారు. జూన్ 2లోగా అమరవీరుల కాలనీ నిర్మాణం పూర్తి చేయాలని అధికారులకు సీఎం ఆదేశించారు.

ధర ఉడుకుతోంది..

(మొదటి పేజీ తరువాయి)

పెరగడం సామాన్యులను షాక్‌కు గురిచేస్తోంది. గత ఏడాది గరిష్టంగా కిలో రూ.60 వరకు ఉన్న బియ్యం ధర ప్రస్తుతం రూ.80 నుంచి రూ.90కు చేరింది. గత కొన్నేళ్ల ధరలను పరిశీలిస్తే.. 2020లో కిలో బియ్యం రూ.35 నుంచి రూ.42, 2021లో రూ.38 నుంచి రూ.44, 2022లో రూ.40 నుంచి రూ.46, 2023లో రూ.42 నుంచి రూ.50, 2024లో రూ.45 నుంచి రూ.55, 2025లో రూ.50 నుంచి రూ.70 వరకు పలికింది. అయితే 2026లో మాత్రం కిలో ధర ఏకంగా రూ.80 నుంచి రూ.90కు చేరింది. అంటే గతంలో ఏడాదికి రూ.5 నుంచి రూ.10 వరకు పెరుగుతూ వచ్చిన ధర.. ఈ ఏడాది ఏకంగా రూ.20 నుంచి రూ.25 వరకు పెరగడం ఆందోళన కలిగిస్తోంది.

ముందస్తు నిల్వలే కారణమా?

బియ్యం ధరల పెరుగుదలకు వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావం కూడా ఒక కారణంగా వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. రానున్న పంట దిగుబడిపై అనిశ్చితి ఉంటుందన్న అంచనాలతో హోల్‌సేల్ వ్యాపారులు, ప్యాకింగ్ కంపెనీలు సన్న బియ్యాన్ని ముందుగానే పెద్ద మొత్తంలో కొనుగోలు చేసి నిల్వ చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ ముందస్తు కొనుగోళ్ల కారణంగా మార్కెట్‌లో లభ్యత తగ్గి ధరలు పెరుగుతున్నాయన్న వాదన వినిపిస్తోంది. మరోవైపు ప్రభుత్వ కస్టమ్ మిల్లింగ్ కింద సేకరించిన ధాన్యంలో అక్రమాలు జరగడం, నాణ్యమైన బియ్యం పక్కదారి పట్టడం వంటి అంశాలు కూడా మార్కెట్‌లో బియ్యం లభ్యతపై ప్రభావం చూపుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి.

తెలంగాణ సన్న బియ్యానికి ఇతర రాష్ట్రాల్లో భారీ డిమాండ్

తెలంగాణ సోనా, హెచ్‌ఎంటీ, బీపీటీ వంటి నాణ్యమైన సన్న రకాలకు ఇతర రాష్ట్రాల్లో భారీ డిమాండ్ ఉంది. మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వ్యాపారులు తెలంగాణలోని నల్లగొండ, నిజామాబాద్, ఖమ్మం వంటి జిల్లాలకు వచ్చి రైతుల నుంచి అధిక ధరలకు ధాన్యాన్ని కొనుగోలు చేసి ముంబై, బెంగళూరు, చెన్నై వంటి నగరాలకు తరలిస్తున్నారనే వాదన ఉంది. దీంతో రాష్ట్రంలోని స్థానిక మార్కెట్లలో సన్న ధాన్యం లభ్యత తగ్గి, చివరకు బియ్యం ధరలపై ప్రభావం పడుతోందని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి.

ఓపెన్ మార్కెట్‌కు తగ్గిన సరఫరా?

తెలంగాణ ప్రభుత్వం సన్న ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాకు రూ.500 బోనస్ అందిస్తోంది. అలాగే పాఠశాలలు, రేషన్ షాపులకు సన్న బియ్యం సేకరిస్తోంది. దీంతో రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకే ఎక్కువగా విక్రయిస్తున్నారు. రైతులకు గిట్టుబాటు ధర లభించడం సానుకూల పరిణామమే అయినప్పటికీ.. ప్రైవేట్ మిల్లర్లు, ఓపెన్ మార్కెట్ వ్యాపారులకు అందుబాటులో ఉండే సన్న ధాన్యం పరిమాణం తగ్గుతోంది. ఫలితంగా బహిరంగ మార్కెట్‌లో సన్న బియ్యం ధర క్వింటాకు సుమారు రూ.2 వేల నుంచి రూ.2,500 వరకు పెరిగినట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

రవాణా, మిల్లింగ్, ప్యాకింగ్ ఖర్చుల భారం కూడా..

ధాన్యం ధర పెరగడంతో పాటు రవాణా, మిల్లింగ్, ప్యాకింగ్, విద్యుత్ వంటి ఖర్చులు కూడా పెరుగుతున్నాయి. ఇవన్నీ కలిసివచ్చి చివరకు వినియోగదారుడిపై భారం పడుతోంది. కిలో బియ్యం రూ.80 నుంచి రూ.90 వరకు చేరడంతో నెలవారీ కుటుంబ బడ్జెట్‌లో బియ్యం కోసం కేటాయించాల్సిన మొత్తం గణనీయంగా పెరిగింది. పప్పులు, ఉప్పు వంటి ఇతర వస్తువుల ధరలు పెరిగితే కొంత మేర సర్దుబాటు చేసుకోవచ్చని.. కానీ బియ్యం ధర పెరిగితే మాత్రం తప్పనిసరిగా కొనాల్సిందేనని సామాన్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బియ్యం ధర సెంచరీ కొడుతుందా?

ప్రస్తుతం కిలో బియ్యం ధర రూ.80 నుంచి రూ.90 మధ్య ఉండటంతో.. ఇదే పరిస్థితి మరికొంతకాలం కొనసాగితే ధర రూ.100 మార్క్‌ను తాకే అవకాశాలపై ఆందోళన వ్యక్తమవుతోంది. బియ్యం వంటి నిత్యావసర వస్తువు ధర సామాన్యులపై మరింత భారం పడకుండా ప్రభుత్వం వెంటనే స్పందించాలని వినియోగదారులు కోరుతున్నారు. అక్రమ నిల్వలు, పక్కరాష్ట్రాలకు తరలింపులు, మార్కెట్‌లో కృత్రిమ కొరత వంటి అంశాలపై దృష్టి పెట్టడంతో పాటు ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. మొత్తంగా చూస్తే.. లిలిధర ఉడుకుతోంది.. బియ్యం రేటు సామాన్యుడి వంటింటి బడ్జెట్‌ను కాల్చేస్తోంది

ఇందిరమ్మ ఇంటి భూమి పూజ

● ప్రొసీడింగ్స్ అందించి మున్సిపల్ చైర్మన్

టీ మీడియా,అక్టోబర్ 6, పెబ్బేరు:

వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీ లోని 10వ వార్డుకు చెందిన లబ్ధిదారురాలు ద్యారంగుల రమణమ్మ భర్త వెంకటరమణ ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ భూమి పూజ నిర్వహించారు లబ్ధిదారురాలికి ఇంటి నిర్మాణానికి సంబంధించిన అనుమతి ప్రొసీడింగ్ పత్రాన్ని చైర్మన్ చేతుల మీదుగా అందజేశారు ఈ సందర్భంగా చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేర్చడమే ధ్యేయంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని తెలిపారు అర్హులైన ప్రతి ఒక్కరికీ దశలవారీగా ఇళ్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు సొంతిల్లు నిర్మించుకుంటున్న ద్యారంగుల రమణమ్మ కుటుంబానికి ఛైర్మెన్ శు భాకాంక్షలు తెలియజేశారు తమ కుటుంబానికి ఇల్లు మంజూరు చేసి ఆదుకున్నందుకు లబ్ధిదారురాలు హర్షం వ్యక్తం చేశారు నిరుపేదల కష్టాలను గుర్తించి ఇల్లు మంజూరు చేసిన సి ఎం రేవంత్ రెడ్డికి వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డికి వార్డులో పనులను వేగవంతం చేసిన మున్సిపల్ చైర్మన్ కు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో వార్డు



కౌన్సిలర్ మంగరాయి మన్యం వార్డు ఆఫీసర్ ధర్మ తేజ నాయకులు నరసింహ రజక కురుమూర్తి సత్యం తదితరులు పాల్గొన్నారు.

ఏసీబీ కు మళ్లీ ఒక మేడం గారు చిక్కారు

టీ మీడియా,అక్టోబర్ 6, సిద్దిపేట :

సిద్దిపేట జిల్లాలో అవినీతి నిరోధక శాఖ అధికారులు లంచం కేసులో చర్యలు చేపట్టారు. ఇంటి మ్యుటేషన్ కోసం లంచం డిమాండ్ చేసినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు పక్కా ప్రణాళికతో ట్రాప్ నిర్వహించిన అధికారులు.. లంచం తీసుకుంటున్న గ్రామ కార్యదర్శి, కారొబార్‌ను పట్టుకున్నట్లు సమాచారం. నారాయణరావుపేట మండలం జక్కాపూర్ గ్రామ కార్యదర్శిగా అరుణ విధులు నిర్వహిస్తున్నారు. ఓ ఇంటి మ్యుటేషన్ విషయంలో లంచం డిమాండ్ చేసినట్లు బాధితుడు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు అందుకున్న అధికారులు విషయాన్ని పరిశీలించి ట్రాప్‌కు సిద్ధమయ్యారు. బాధితుడి నుంచి లంచం



తీసుకునే సమయంలో గ్రామ కార్యదర్శి అరుణతో పాటు కారొబార్‌ను కూడా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు తెలుస్తోంది.

రూ.15 వేల నగదు స్వాధీనం

ఏసీబీ ట్రాప్‌లో భాగంగా రూ.15 వేల లంచం తీసుకుంటుండగా అధికారులు ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. లంచంగా తీసుకున్న నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం జక్కాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు. కార్యాలయంలోని రికార్డులు, సంబంధిత పత్రాలను పరిశీలించినట్లు తెలుస్తోంది.

అధికారిణి ఇంట్లోనూ సోదాలు

గ్రామ కార్యదర్శి అరుణ నివాసంలోనూ ఏసీబీ అధికారులు సోదాలు కొనసాగిస్తున్నట్లు సమాచారం. కార్యాలయ రికార్డులు, మ్యుటేషన్‌కు సంబంధించిన పత్రాలు, ఇతర అంశాలను అధికారులు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో ఇంకా ఎలాంటి వివరాలు బయటకు వచ్చాయన్నది ఆసక్తికరంగా మారింది

వివాహితపై కానిస్టేబుల్ అత్యాచారం..



● బెదిరించి రూ.1.30 లక్షలు వసూలు

టీ మీడియా,అక్టోబర్ 6, కరీంనగర్:

పదో తరగతి నాటి పరిచయాన్ని ఆసరాగా చేసుకొని ఓ వివాహితపై టీజీఎస్పీ కానిస్టేబుల్ అత్యాచారానికి పాల్పడ్డాడు. అంతేకాకుండా ఆ వీడియోలను రహస్యంగా చిత్రీకరించి బ్లాక్‌మెయిల్ చేశాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కరీంనగర్ రూరల్ పోలీసులు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతి తన భర్తతో కలిసి కరీంనగర్‌లో నివసిస్తోంది. ఆమెకు పదో తరగతిలో పరిచయమైన ఉదయ్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని టీజీఎస్పీ ఎనిమిదో బెటాలియన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. పాత పరిచయంతో ఆమెతో తరచూ ఫోన్‌లో మాట్లాడేవాడు. ఈ ఏడాది మార్చి 3న కరీంనగర్‌లో ఉదయ్ ఆమెపై అత్యాచారం చేశాడు. ఆ దృశ్యాలను రహస్యంగా చిత్రీకరించాడు. అనంతరం ఆ వీడియోలను సామాజిక మాధ్యమాల్లో పెడతానంటూ బెదిరిస్తూ పలుమార్లు లైంగికంగా వేధించాడు. అంతేకాకుండా వీడియోలను బయటపెడతానంటూ బెదిరించి ఈ ఏడాది ఆగస్టు 20, 21 తేదీల్లో తన నుంచి రూ.1.30 లక్షలు తీసుకున్నాడు.డబ్బులు పంపిన తర్వాత కూడా నిందితుడి నుంచి వేధింపులు ఆగలేదు. యువతి ఇంటికి వచ్చిన ఉదయ్ గొడవ చేయడంతోపాటు తనకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను భర్తకు పంపించాడు. అవి చూసిన భర్త, అతని కుటుంబసభ్యులు సదరు యువతిని ఇంటి నుంచి పంపించేశారు. గర్భిణీగా ఉన్న సమయంలో ఈ వేధింపుల కారణంగా గర్భస్రావం కూడా జరిగింది. ఈ ఘటనపై బాధితురాలు తొలుత జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ఓ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి కేసును కరీంనగర్ గ్రామీణ పోలీసులకు బదిలీ చేశారు. దీంతో కరీంనగర్ గ్రామీణ పోలీసులు నిందితుడు ఉదయ్‌పై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విపక్షాల 'సేవ్ డెమొక్రసీ' పాదయాత్ర

(మొదటి పేజీ తరువాయి)

అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఎక్స్? వేదికగా ఓ పోస్టు పెట్టిన ఆయన "జ్ఞానేశ్ కుమార్?, ఇక చాలు బ్రో. రాజీనామా చేసే సమయం ఆసన్నమైంది" అని అన్నారు. దిల్లీలో సేవ్ డెమోక్రసీ పేరుతో విపక్ష ఎంపీలు ర్యాలీ చేస్తున్న సమయంలోనే రాహుల్ ఈ పోస్టు చేయడం గమనార్హం.

హిట్లర్ తరహా పాలన వస్తుంది!

మరోవైపు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మోదీ సర్కార్?పై తీవ్ర విమర్శలు చేశారు. మోదీ ప్రభుత్వం ప్రజల హక్కులను హరించివేస్తోందని, ప్రభుత్వ ఆదేశాల మేరకు సీఈసీ పనిచేస్తున్నారని ఖర్గే ఆరోపించారు. . స్వాతంత్రం పొందిన ప్రజలు మరోసారి బానిసత్వంలోకి బలవంతంగా నెట్టబడుతున్నారు" అని ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. అందుకే దీనికి వ్యతిరేకంగా ఇండియా కూటమి నేతలు పోరాడుతున్నారని ఆయన చెప్పారు. తాము కచ్చితంగా తమ లక్ష్యాన్ని సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి ఉత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

సౌకర్యం, తదితర వివరాలన్నింటినీ ఈ యాప్‌లో నిక్షిప్తం చేశారు. దీనికి తోడు వాట్సప్ ద్వారా కూడా ప్రత్యేక పూజలు, సేవా బుకింగ్ చేసుకునే వెసులుబాటును ఈసారి కొత్తగా కల్పించారు.భక్తుల క్యూలైన్లు, పార్కింగ్ ప్రదేశాలు, ప్రధాన ఆలయంలో రద్దీని ఎప్పటికప్పుడు అంచనా వేసేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీని వినియోగిస్తున్నారు. ఏఐతో అనుసంధానించిన క్రౌడ్ కౌంటింగ్, అనాలసిస్ సిస్టమ్ ద్వారా రద్దీని పర్యవేక్షిస్తారు. ఘాట్‌రోడ్డుతో పాటు అన్నప్రసాదం వితరణ జరిగే ప్రాంతంలో స్మార్ట్ ఏఎన్‌పీఆర్ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు. కొండ దిగువ నుంచి పైకి వచ్చి అమ్మవారిని దర్శించుకునేందుకు ఎంత సమయం పడుతుందనేది ఏఐ కెమెరాలతో పక్కాగా లెక్కగట్టి మైక్‌లు, ఎలక్ట్రానిక్ డిస్‌ప్లే బోర్డుల ద్వారా భక్తులకు ఎప్పటికప్పుడు తెలియజేస్తారు. చిన్నారుల భద్రతకు ప్రత్యేక బ్యాండ్లు ఉత్సవాల రద్దీలో తల్లిదండ్రులతో వచ్చే పిల్లలు తప్పిపోకుండా అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. చిన్నారుల చేతికి క్యూఆర్ కోడ్ ఎనేబుల్డ్, రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ (ఆర్ఎఫ్ఐడీ) బ్యాండ్‌లను వేయనున్నారు. మరోవైపు భక్తులకు వేగంగా లడ్డూలు అందించేందుకు తొలిసారిగా స్మార్ట్ లడ్డూ వెండింగ్ మెషిన్లను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఆలయ భద్రత కోసం సెక్యూరిటీ బూమ్ బారియర్స్ ఏర్పాటు చేశారు. అలాగే క్యూఆర్, ఐవీఆర్ విధానాల ద్వారా భక్తుల నుంచి ఫీడ్‌బ్యాక్ సేకరించనున్నారు.

విద్యుత్ 'ట్రూ-అప్' ఛార్జీల భారం

(మొదటి పేజీ తరువాయి)

దాఖలు చేశాయి.పిటిషన్లపై బహిరంగ విచారణ చేపట్టిన ఈఆర్?సీ ఇందులో వ్యవసాయానికి సంబంధించిన రూ.2,214.99 కోట్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచే వసూలు చేసుకోవాలని డిస్కంలకు తెలిపింది. మిగిలిన రూ.5,420.23 కోట్లను వ్యవసాయేతర కనెక్షన్ల వినియోగదారుల నుంచి వసూలు చేసుకోవచ్చని తెలిపింది. కొత్తగా రైతు డిస్కం ఏర్పాటు అవుతున్న నేపథ్యంలో ఈ పిటిషన్లను కొంతకాలం పెండింగ్ పెట్టాలని ప్రభుత్వం ఈఆర్‌సీకి గత మార్చిలో విజ్ఞప్తి చేసింది. దాంతో వీటిపై ఉత్తర్వులు జారీ చేయకుండా ఈఆర్‌సీ ఆపేసింది. సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా తాజాగా మళ్లీ ఈఆర్?సీ ఆదేశాలు జారీ చేసింది.

ట్రూ?-అప్? ఛార్జీలు అంటే?

కరెంట్ కొనుగోలుకు వాటికి మించి ఖర్చైనా, రెవెన్యూ రాబడి అంచనాల కంటే తక్కువ వచ్చినా దాని లోటును భర్తీ చేసుకునే ప్రక్రియలో వసూలు చేసుకునే సొమ్మునే ట్రూ-అప్ అని అంటారు. ఇలా 2022-23లో విద్యుత్ కొనుగోలుకు అదనంగా చేసిన ఖర్చును, 2023-24 రెవెన్యూ లోటును కలిపి తెలంగాణలో ట్రూ-అప్ ఛార్జీల పేరుతో డిస్కంలు వసూలు చేస్తాయి. ప్రతి ఆర్థిక సంవత్సరంలో డిస్కంలు ఎంత కరెంటును కొనాలి? వినియోగదారుల నుంచి ఎంత రెవెన్యూ (రాబడి) వస్తుందనే అంచనాలను తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి ప్రతి ఏడాది మార్చిలో ఆమోదించి తదుపరి ఉత్తర్వులను జారీ చేస్తుంది.

ఉత్తర డిస్కంలో 26 నెలలు, దక్షిణ డిస్కంలో 29 నెలలు

ట్రూ-అప్ ఛార్జీలను వచ్చే నెల నుంచి జారీ చేసే కరెంటు బిల్లుల నుంచే ప్రారంభించాలని డిస్కంలను ఈఆర్?సీ ఆదేశించింది. 2022-23, 2023-24లలో ప్రతి కనెక్షన్‌కు ఎన్ని యూనిట్లు వాడారనేది అంశాన్ని పరిగణలోకి తీసుకుని పరిశీలించి, మొదటి నెల (నవంబరు) బిల్లులో యూనిట్‌కు 30 పైసలు, ఆ తర్వాత నెల నుంచి 50 పైసల చొప్పున ట్రూ అప్? ఛార్జీలు వసూలు చేయాలని స్పష్టం చేసింది. ఎస్పీడీసీఎల్ సంస్థ(డిస్కం) పరిధిలోని వినియోగదారుల నుంచి వచ్చే 29 నెలలపాటు ఎన్?పీడీసీఎల్? పరిధిలో రాబోయే 26 నెలలపాటు ఈ ట్రూ అప్? ఛార్జీలు వసూలు చేయాలని సూచించింది.

సాధారణ కరెంటు బిల్లుకు ఇది అదనపు వసూలు అయినందున వినియోగదారులపై మరింత ఆర్థికభారం పడనుంది. తెలంగాణలో ఉచిత విద్యుత్ విధానం అమలవుతున్న నేపథ్యంలో వ్యవసాయ కనెక్షన్ల వినియోగదారులపై నేరుగా ట్రూ-అప్ ఛార్జీలను విధించరు. వ్యవసాయ రంగానికి సంబంధించిన రూ.2,214.99 కోట్లను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్నే అడగాలని డిస్కంలకు ఈఆర్‌సీ స్పష్టం చేసింది.

బిల్లులో ప్రత్యేకంగా చూపాల్సిందే

ట్రూ-అప్ ఛార్జీ ఎంత వసూలు చేస్తున్నారనేది ప్రతినెలా జారీ చేసే కరెంటు బిల్లులో ప్రత్యేకంగా చూపాలని ఈఆర్?సీ చెప్పింది. అది ఏ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిందో నెలవారీ వినియోగ పరిమాణం, వర్తించిన యూనిట్ రేటును కూడా బిల్లులో స్పష్టంగా చూపాలని ఆదేశించింది. ఇతర ఛార్జీలతో ఈ ట్రూ-అప్‌ను కలపకూడదని ఈఆర్?సీ సూచించింది.

చెట్లు స్తంభాలపై ప్రకటనలు వేస్తే కఠిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

పోస్టర్లు హోర్డింగ్స్ తొలగించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది.

స్లాట్ బుకింగ్ రహస్యం ఏమిటి

ప్రకటనలు వేయాలనుకునే వ్యాపారులు మైక్యూఆర్ యాప్ ద్వారా 7 రోజుల ముందే స్లాట్ బుక్ చేసుకోవాలి. ప్రతి ప్రకటనపై క్యూఆర్ కోడ్ ప్రింటర్ ఐడీ ముద్రించడం తప్పనిసరి చేశారు. ఈ నిబంధనలు పాటించని వారి నుంచి జరిమానాలతో పాటు తొలగింపు ఖర్చులు వసూలు చేస్తారు.

ఎక్కడ ప్రకటనలు వేస్తే భారీ జరిమానాలు

చెట్లు విద్యుత్ స్తంభాలు ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ప్రకటనలు అంటిస్తే కఠిన చర్యలు ఉంటాయి. చారిత్రక కట్టడాలు విగ్రహాలు ట్రాఫిక్‌కు ఆటంకం కలిగే ప్రాంతాల్లో ప్రకటనలను పూర్తిగా నిషేధించారు. ప్రజా ప్రయోజనాల కోసం అధికారులు ఈ కొత్త నిబంధనలను అత్యంత కఠినంగా అమలు చేస్తున్నారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



టీ మీడియా, అక్టోబర్ 6, పెబ్బేరు:

వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలోని సుగూరు గ్రామంలోఎమ్మెల్యే తూడి మేగారెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ కార్యకర్తల చేతుల మీదగా స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణి చేయటం జరిగింది ఈ కార్యక్రమంలో పెబ్బేర్ మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నరసింహ నాయుడు సుగూరు గ్రామ పంచాయతీ జిపిఓ సునిత కాంగ్రెస్ నాయకులు గ్రామ పెద్దలు మహిళలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు లబ్ధిదారులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసారు ఎం ఎల్ ఏ తూడి మేఘారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

అప్పారావు పరామర్శ



టీ మీడియా,అక్టోబర్ 6, ఏదులాపురం:మున్సిపాలిటీ : వరంగల్ క్రాస్ రోడ్డు 28వ వార్డుకు చెందిన కోసూరి అప్పారావు కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు మంగళవారం పరామర్శించారు. కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా కుటుంబానికి ఆర్థిక సాయం అందించడంతో పాటు నిత్యావసర సరుకులను అందజేశారు. కష్టకాలంలో కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్, నూకల రామ్మోహన్ రెడ్డి, కొట్టం శిరిషా రంజిత్ రెడ్డి, ప్రదుమ్న చారి, మిర్యాల నరుణ్ తేజ్, రెబ్బగొండ్ల గోపీ, అక్కినేపల్లి దేవయ్య చారి తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

⏭ ఆరుగురు అదుపులో.

టీ మీడియా,అక్టోబర్ 6, అశ్వారావుపేట:

అశ్వారావుపేట మండలంలో పేకాట స్థావరంపై పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం మేరకు మంగళవారం సాయంత్రం సుమారు 4 గంటల సమయంలో అశ్వారావుపేట పోలీసులు నారం వారి గూడెం కాలనీ గ్రామ శివారులోని చెరువు సమీపంలో ఉన్న ఖాళీ స్థలంపై దాడి చేశారు. ఎస్ఐ టీ. యయాతీ రాజు తెలిపిన వివరాల ప్రకారం.. నారం వారి గూడెం కాలనీ గ్రామ శివారులోని చెరువు దగ్గర ఖాళీ ప్రదేశంలో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో సమాచారం ఆధారంగా పోలీసులు అక్కడికి చేరుకుని ఆకస్మికంగా దాడి నిర్వహించారు.పోలీసుల రాకను గమనించినప్పటికీ అక్కడి నుంచి తప్పించుకునే అవకాశం లేకపోవడంతో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 52 పేకముక్కలు, రూ.8,100 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.అదేవిధంగా పేకాట స్థావరానికి వచ్చిన వారి వద్ద ఉన్న 4 మోటార్‌సైకిళ్లు, 5 మొబైల్ ఫోన్లను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం స్వాధీనం చేసుకున్న వస్తువులను పోలీస్ స్టేషన్‌కు తరలించి, ఘటనపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

పీఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో.ఆర్థిక సాయం



టీ మీడియా,అక్టోబర్ 6, ఏదులాపురం: పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఏదులాపురం మున్సిపాలిటీలో సెప్టెంబర్ నెలలో మృతి చెందిన వారి కుటుంబాలకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్థిక సహాయం అందజేశారు. ఒక్కో కుటుంబానికి రూ. 10,000 చొప్పున మొత్తం 37 కుటుంబాలకు ఆర్థిక తోడ్పాటునిచ్చారు. ఏదులాపురం మున్సిపాలిటీ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ హాజరై బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమాల్లో.. పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సి ఎం ఆర్ ఎఫ్ షాది ముబారక్ చెక్కులు పంపిణీ



టీ మీడియా, అక్టోబర్ 6. పెబ్బేరు: వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలొని అయ్యవారిపల్లి గ్రామంలో ఎం ఎల్ ఏ తూడి మేగారెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ కార్యకర్తల చేతుల మీదగా చెక్కులు పంపిణీ చేయడం జరిగింది .బాఈ కార్యక్రమం ముత్తా లక్ష్మణ్ నాయుడు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పెద్దలు యువకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు లబ్ధిదారులు అయ్యవారిపల్లి గ్రామ ప్రజలు తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం మంజూరు చేసినందుకు స్థానిక ఎమ్మెల్యే తుడిమేగారెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

అదనపు ఎస్సైగా సదత్ అలీ బాధ్యతల స్వీకరణ



టీ మీడియా, అక్టోబర్ 6, ముదిగొండ: ఖమ్మం జిల్లా ముదిగొండ పోలీస్ స్టేషన్ అదనపు సబ్ ఇన్స్పెక్టర్‌గా (అదనపు ఎస్సై) శ్రీ సదత్ అలీ బాధ్యతలు స్వీకరించారు. గౌరవ ఖమ్మం పోలీస్ కమిషనర్ ఉత్తర్వుల ప్రకారం బదిలీపై వచ్చిన ఆయన, మంగళవారం ముదిగొండ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఓ. మురళి ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనకు విధుల్లో రిపోర్ట్ చేసి అధికారికంగా బాధ్యతలు చేపట్టారు.

తల్లిని గెంటేసిన కొడుకు

⏭ ఆర్డీవోకు వృద్ధురాలి ఫిర్యాదు

టీ మీడియా,అక్టోబర్ 6, జగిత్యాల:

జగిత్యాల జిల్లా జగిత్యాల రూరల్ మండలానికి చెందిన బాదే బుచ్చమ్మ (85) అనే అనారోగ్యంతో భాద పడుతున్న వృద్ధ తల్లిని కన్న కొడుకు రాజేందర్ నిరాదరిస్తూ పోషణ వైద్య ఖర్చులు పెట్టక గెంటి వేయగా జిల్లా కేంద్రం లోని సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించింది. కాగా సీనియర్ సిటిజెన్స్ ప్రతినిధులతో వెళ్లి మంగళవారం ఆర్డీవో కు ఫిర్యాదు చేయగా వయో వృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం కింద కేసు నమోదు చేశారు. అనంతరం ఆ వృద్ధ తల్లి సీనియర్ సిటిజెన్స్ కార్యాలయంలో తన గోడు విలేకరులకు వినిపించారు. తన కొడుకు తన మరణించిన భర్త హన్మంత్ కట్టిన ఇల్లు, మరో 3 గుంట ల భూమిని తన పేరిట బలవంతంగా రిజిస్ట్రేషన్ చేసుకొన్నప్పటికీ తనను నిరాదరిస్తూ పోషణ, వైద్య ఖర్చులు పెట్టక ఇంట్లోంచి వెళ్లగొట్టి ఎక్కడైనా చావుపో అంటే తన కూతురు వద్ద ఉంటున్నానని రోధించింది.తన ఇంటిలో తనను ఉంచి, అనారోగ్యంతో ఉన్న ముసలి వయస్సులో



సేవలు చేయడానికి ఒక అడ పని మనిషిని పెట్టించి, కన్న కొడుకు నుంచి వైద్య, పోషణ ఖర్చుల కోసం ప్రతీ నెలా రూ.20 వేలు ఇప్పించాలని సీనియర్ సిటిజెన్స్ సంఘాన్ని ఆశ్రయించి ఆర్డీవో కు ఫిర్యాదు చేశారు. కాగా కొడుకుపై కేసు నమోదు చేశారని, ఎస్పీకి సైతం ఫిర్యాదు చేస్తానని ఆ వృద్ధ తల్లి విలేకరుల ముందు ఏడుస్తూ చెప్పింది. ఆ వృద్ధ తల్లి వెంట ఆమె కూతురు, జిల్లా సీనియర్ సిటిజెన్స్ అధ్యక్షులు హరి అశోక్ కుమార్, జిల్లా కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాథం, కాన్సిలియేషన్ అధికారి పీ హన్మంత్ రెడ్డి తదితరులున్నారు.

ప్రజాసేవే లక్ష్యం : దేవకి వాసుదేవరావు

టీ మీడియా ,అక్టోబర్ 6, కూసుమంచి:

సేవే సంకల్పం ప్రజాసేవే లక్ష్యం స్ఫూర్తితో సమాజ అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు పిలుపునిచ్చారు. ప్రగ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యం, పోషణ, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంలో వారి పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వడ్డంపూడి నరేష్ , స్టేట్ కౌన్సిల్ నెంబర్ గడ్డం వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు మహేందర్ నాయక్, చిన్నబోయిన ఉదయ్ కిరణ్ , జర్పుల కోటేష్, వడ్డేంపూడి వినయ్, కార్యకర్తలు, అంగన్‌వాడీ



టీచర్లు, ఆశా వర్కర్లు, సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

సుబ్బయ్యకుంట చెరువు హద్దులు నిర్ధారించాలి

⏭కలెక్టర్‌కు సర్పంచ్

టోనీ ఆధ్వర్యంలో వినతి

టీ మీడియా,అక్టోబర్6,సింగరేణి(కారేపల్లి):

ఖమ్మం జిల్లా సింగరేణి గ్రామపంచాయతీ పరిధిలోని సుబ్బయ్యకుంట చెరువు హద్దులను అధికారికంగా నిర్ధారించి,చెరువు భూములను పరిరక్షించాలని సింగరేణి సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ) కోరారు.ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్‌కు ఆయన ఆధ్వర్యంలో గ్రామస్తులు వినతిపత్రం సమర్పించారు.సుబ్బయ్యకుంట చెరువుకు సంబంధించిన రెవెన్యూ రికార్డులను పరిశీలించి,రెవెన్యూ,ఇరిగేషన్ తదితర సంబంధిత శాఖల అధికారులతో సమగ్ర సర్వే నిర్వహించాలని కలెక్టర్‌ను కోరారు.సర్వే ద్వారా చెరువు అసలు విస్తీర్ణంతో పాటు హద్దులను స్పష్టంగా గుర్తించి,శాశ్వతంగా హద్దురాళ్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ టోనీ మాట్లాడుతూ చెరువులు గ్రామాలకు విలువైన సహజ వనరులని,వాటి భూములను



పరిరక్షించాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంతో పాటు ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.చెరువు హద్దులు స్పష్టంగా నిర్ధారణ అయితే భవిష్యత్తులో వివాదాలు,ఆక్రమణలకు అవకాశం లేకుండా ఉంటుందని పేర్కొన్నారు.సుబ్బయ్యకుంట చెరువు భూములు అన్యాక్రాంతం కాకుండా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు.ప్రభుత్వ రికార్డుల ఆధారంగా చెరువు పరిధిని నిర్ధారించి హద్దులను ప్రజలకు స్పష్టంగా తెలిసేలా చేయాలని,చెరువు భూముల పరిరక్షణకు శాశ్వత చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు.గ్రామంలోని ప్రభుత్వ భూములు,చెరువులు,ఇతర ప్రజా ఆస్తుల పరిరక్షణకు గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రాధాన్యం ఇస్తుందని టోనీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆదర్ల అంజయ్య,రవి,బాలకృష్ణ తో పాటు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

పామాయిల్ గెలల దొంగతనం

⏭ ముగ్గురు నిందితుల అరెస్ట్

టీ మీడియా, అక్టోబర్ 6, దమ్మపేట:

దమ్మపేట మండల పరిధిలోని పామాయిల్ తోటలను రాత్రివేళల్లో లక్ష్యంగా చేసుకుని పామాయిల్ గెలలను అక్రమంగా నరికి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను దమ్మపేట పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి పామాయిల్ గెలల తరలింపునకు ఉపయోగించిన ట్రాలీ ఆటో, మూడు సెల్‌ఫోన్లు, రూ.20 వేల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

దమ్మపేటకు చెందిన పిల్లి వెంకటేశ్వరరావు (45) తన ఆ్యూ 20 ఆూ 9724 నంబర్ గల అప్పి ట్రాలీ ఆటోలో రాత్రి వేళల్లో పామాయిల్ తోటల్లోకి వెళ్లి గెలలను నరికి తరలించేవాడని పోలీసులు తెలిపారు. అనంతరం దొంగిలించిన గెలలను అశ్వారావుపేటలోని పామాయిల్



ఫ్యాక్టరీలో విక్రయించేందుకు పెరుమాళ్ల కుమార్ బాబు (27) సహకరించినట్లు పేర్కొన్నారు.అదేవిధంగా చిట్టూరి పుల్లారావు (41) తన పేరుతో ఉన్న ఖాతా ద్వారా దొంగిలించిన పామాయిల్ గెలలను ఫ్యాక్టరీలో విక్రయించేందుకు సహకరించినట్లు దర్యాప్తులో వెల్లడైందని పోలీసులు తెలిపారు. గెలల విక్రయం ద్వారా వచ్చిన నగదును ముగ్గురూ పరస్పరం పంచుకునేవారని పేర్కొన్నారు.పోలీసుల విచారణలో దొంగిలించిన గెలలను విక్రయించడం ద్వారా సుమారు రూ.20 వేల నగదు వచ్చినట్లు విచారణలో తేలిందన్నారు.నిందితులు నగదు లావాదేవీలతో పాటు ఫోన్‌పే ద్వారా కూడా డబ్బు బదిలీలు నిర్వహించినట్లు పోలీసులు గుర్తించారు. స్వాధీనం చేసుకున్న సెల్‌ఫోన్లలోని డిజిటల్ లావాదేవీలను పరిశీలిస్తూ కేసుకు సంబంధించిన మరిన్ని వివరాలపై దర్యాప్తు కొనసాగిస్తున్నారు.ఈ కేసు ఛేదనలో అశ్వారావుపేట సీఐ పి. నాగరాజు , దమ్మపేట ఎస్ఐలు బి. రాజేష్ కుమార్, డి. బాలస్వామినాథం, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. కేసు ఛేదనలో కీలకంగా పనిచేసిన పోలీసు సిబ్బంది లక్ష్మణ్, రామకృష్ణ లను సీఐ పి. నాగరాజు అభినందించారు.

బీఆర్ఎస్‌కు బిగ్ షాక్..

⏭తాటి వెంకటేశ్వర్లు రాజీనామా

టీ మీడియా, అక్టోబర్ 6, దమ్మపేట:

ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహకాల వేళ బీఆర్ఎస్‌కు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కీలక పరిణామం చోటుచేసుకుంది. మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు బీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. పార్టీలో తనకు తగిన గౌరవం, ప్రాధాన్యం లభించడం లేదనే అసంతృప్తితోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించినట్లు సమాచారం.ఇటీవల నిర్వహించిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం ఈ అసంతృప్తికి మరింత ఆజ్యం పోసినట్లు తెలుస్తోంది. సమావేశానికి సంబంధించిన ఆహ్వాన పత్రికలో తన పేరు లేకపోవడంతో పాటు, వేదికపైకి కూడా తనను ఆహ్వానించలేదని తాటి వెంకటేశ్వర్లు పేర్కొన్నట్లు సమాచారం.



భద్రతా నియమాలు పాటించాలి

టీ మీడియా,అక్టోబర్6 ,చింతూరు:
ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఆపరేషన్ త్రిసూల్ కార్యక్రమంలో భాగంగా చింతూరు సిఐ గోపాలకృష్ణ, ఎస్సై సంతోష్ కుమార్ అన్నారు. ఆపరేషన్ త్రిశూల్ కార్యక్రమంలో భాగంగానే మంగళవారం సంత మార్కెట్ గ్రౌండ్ లో ఆటో డ్రైవర్లకు, టాటా మ్యాజిక్ డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆటోల్లో పరిమితి కి మించి ప్రయాణికులను ఎక్కించరాదని కోరారు. మహిళల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని ఆదేశించారు. ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, ఓవర్ స్పీడ్ నడప రాదని, ద్విచక్ర వాహనాలపై ఇద్దరు కంటే ఎక్కువ ప్రయాణించడకూడదని పేర్కొన్నారు. ఆటో డ్రైవర్ ల తో ర్యాలీ సెంటర్ వరకు



నిర్వహించారు . అనంతరం మానవహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ గోపాలకృష్ణ, ఎస్సై సంతోష్ కుమార్ ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కులం, ఆదాయం కు రూ.3 వేలు..

⏭ ఫ్యామిలీ సర్టిఫికెట్‌కు రూ.5 వేలు

టీ మీడియా, అక్టోబర్6, తొర్రూరు :
ప్రభుత్వ సేవలను ప్రజలకు సులభంగా అందించాల్సిన రెవెన్యూ శాఖ అధికారుల తీరుపై మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలో ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కులం, ఆదాయం, నివాస ధ్రువీకరణ పత్రాలతోపాటు ఫ్యామిలీ సర్టిఫికెట్ల జారీకి అనధికారికంగా డబ్బులు వసూలు చేస్తున్నారంటూ పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై హరిపిరాల గ్రామస్తులు తొర్రూరు తహసీల్దార్ గడిల శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు.
గ్రామస్తుల ఆరోపణల ప్రకారం.. కులం, ఆదాయం, నివాస ధ్రువీకరణ పత్రాల కోసం రూ.వెయ్యి నుంచి రూ.3 వేల వరకు, ఫ్యామిలీ సర్టిఫికెట్ల కోసం రూ.3 వేల నుంచి రూ.5 వేల వరకు డబ్బులు అడుగుతున్నారని పేర్కొన్నారు. మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకున్నా వివిధ కారణాలతో తిరస్కరించడం, అనంతరం సంబంధిత కార్యాలయాలను ఆశ్రయిస్తే డబ్బులు చెల్లించిన తర్వాత పనులు పూర్తవుతున్నాయని వాపోయారు. కొన్ని సందర్భాల్లో సర్టిఫికెట్లపై సంతకాల కోసం కూడా డబ్బులు అడుగుతున్నారని ఆరోపించారు.
హరిపిరాల, కర్కాల గ్రామాలకు జీపీఓగా పనిచేస్తున్న గాదరబోయిన అచ్చయ్యపై గతంలోనూ ఫిర్యాదులు వచ్చినట్లు గ్రామస్థులు తెలిపారు. తాజాగా హరిపిరాల గ్రామస్థులు ఆయనను మార్చాలని కోరుతూ తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. అర్హత ఉన్నప్పటికీ దరఖాస్తులను తిరస్కరించడం, ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పడం, అనంతరం



డబ్బులు తీసుకుంటున్నారనే ఆరోపణలపై విచారణ చేపట్టాలని కోరారు.
హరిపిరాల గ్రామానికి చెందిన మిట్టకోల అశోక్ తనకు ఎదురైన అనుభవాన్ని వివరించారు. తన పెద్దనాన్న మిట్టకోలా నారాయణకు సంబంధించిన స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు అవసరమైన ధ్రువీకరణ పత్రం కోసం దరఖాస్తు చేసినట్లు తెలిపారు. ఈ ప్రక్రియలో రూ.2 వేలు తీసుకున్నారని, అనంతరం ఫోన్‌పే ద్వారా మరో రూ.వెయ్యి పంపించినట్లు చెప్పారు. అయినప్పటికీ ఇప్పటివరకు ఫ్యామిలీ సర్టిఫికెట్ జారీ కాలేదని పేర్కొన్నారు. సమస్యను పరిష్కరించి సర్టిఫికెట్ ఇప్పించాలని ఉన్నతాధికారులను కోరారు.
జీపీఓ గాదరబోయిన అచ్చయ్యపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపిస్తామని తొర్రూరు తహసీల్దార్ గడిల శ్రీనివాస్ తెలిపారు. గతంలోనూ ఆయనపై ఫిర్యాదులు తన దృష్టికి వచ్చినట్లు చెప్పారు. ప్రభుత్వ సేవల విషయంలో అక్రమాలకు, అవకతవకలకు తావు లేదని స్పష్టం చేశారు. ప్రజల నుంచి అనధికారికంగా డబ్బులు వసూలు చేసినట్లు విచారణలో తేలితే నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై జిల్లా ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తేవాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఆరోపణలు నిర్ధారణ అయితే బాధ్యులపై చర్యలు తీసుకోవడంతోపాటు హరిపిరాల జీపీఓను మార్చాలని డిమాండ్ చేస్తున్నారు.

ఏటీఎం ధ్వంసం చేసి రూ.30 లక్షల అపహరణ!

టీ మీడియా, అక్టోబర్ 6, శంషాబాద్ :
పీఎస్? పరిధిలోని శాతంరాయి వద్ద యాక్సిస్ బ్యాంక్ ఏటీఎంలో భారీ చోరీ జరిగింది. సోమవారం అర్ధరాత్రి ఏటీఎంలోకి చొరబడిన గుర్తుతెలియని దుండగులు ఏటీఎం యంత్రాన్ని ధ్వంసం చేశారు. ఆపై దానిలోని రూ.30 లక్షలకు పైగా నగదును దొంగిలించినట్టు ప్రాథమిక సమాచారం. విషయం తెలుసుకున్న బ్యాంకు అధికారులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి చేరుకున్న



శంషాబాద్ పోలీసులు, క్లూస్ టీమ్ ఆధారాలను సేకరించారు.శంషాబాద్ – సాతంరాయి యాక్సిస్ బ్యాంక్ ఎటిఎం చోరీ కేసులో పోలీసులు వేగం పెంచారు. నిందితుల కోసం మూడు ప్రత్యేక టీమ్‌లు ఏర్పాటు చేశారు. నిందితులను పట్టుకునేందుకు పోలీసులు ముమ్మర గాలింపు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజ్, ఫింగర్ ప్రింట్స్, డాగ్ స్క్వాడ్ ల ఆధారంగా నిందితులను గుర్తించే పనిలో ఉన్నారు. ఎస్ఓటీ, బృందంతోపాటు మూడు ప్రత్యేక బృందాలు నిందితుల కోసం గాలిస్తున్నారు. త్వరలోనే నిందితులను పట్టుకుంటామని పోలీసులు ధీమా వ్యక్తం చేశారు.

ప్రభుత్వ అధికారినంటూ పెళ్లాడి

⏭ నగలు, నగదుతో పరార్

టీ మీడియా, అక్టోబర్6, ఫతేగఢ్ సాహిబ్ :
ప్రభుత్వ అధికారి ని అంటూ ఓ మహిళ ఆప్ నేత ను నమ్మించి పెళ్లి చేసుకుంది. కొన్నాళ్లు నమ్మకంగా ఉండి ఆ తర్వాత ఒంటిపై ఉన్న నగలు , ఇంట్లోని నగదు , విలువైన వస్తువులతో పారిపోయింది. పంజాబ్ లో ఈ ఘటన వెలుగుచూసింది. ఆప్ మాజీ జాయింట్ సెక్రటరీగా పనిచేసిన ఫతేగఢ్ సాహిబ్ జిల్లాకు చెందిన అమరిందర్ సింగ్‌కు.. మన్వీందర్ కౌర్ ఈ ఏడాది ఫిబ్రవరిలో వివాహమైంది.అయితే కొన్నాళ్లకే ఆమె నగలు, ఇతర విలువైన వస్తువులతో ఇంటి నుంచి పరారైనట్లు



అమరిందర్ ఆరోపించారు. ఆ తర్వాత ఆమె గురించి ఆరా తీయగా అనేక విషయాలు వెలుగుచూశాయని చెప్పారు. మన్వీందర్ కౌర్ తనను తాను పంజాబ్ సివిల్ సర్వీసెస్ అధికారిణిగా పరిచయం చేసుకున్నది. తన వయసును తప్పుగా చూపడంతోపాటు ఇంకా పెళ్లి కాలేదని నమ్మించింది. తాజా విచారణలో అప్పటికే ఆమెకు పెళ్లయి విడాకులైనట్లు తెలిసింది. అంతేకాకుండా ఆమెకు 18 ఏళ్ల కొడుకు కూడా ఉన్నట్లు బయటపడింది. దాంతో అమరిందర్ సింగ్ నిర్ఘాంతపోయారు. అమరిందర్ ఫిర్యాదు మేరకు మన్వీందర్ కౌర్ సహా ఆరుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులంతా తారన్ తరన్ జిల్లాలోని సుర్‌సింగ్ గ్రామానికి చెందినవారని పోలీసులు తెలిపారు.

ప్రజా ప్రెస్ క్లబ్ కోశాధికారిగా చాడే శ్రీనివాసరావు

టీ మీడియా, అక్టోబర్ 6,దమ్మపేట:
మండల కేంద్రంలోని ప్రజా ప్రెస్ క్లబ్ కార్యాలయంలో క్లబ్ చైర్మన్ ఎస్కే దస్తగీర్ అధ్యక్షతన మంగళవారం పాత్రికేయుల అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా క్లబ్ బలోపేతంపై చర్చించి అనంతరం, నూతన ట్రెజరర్ గా విలేకరి చాడే శ్రీనివాసరావు (భారత్ మెడికల్) ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ సభ్యులందరి సమక్షంలో, వారి పూర్తి అభిప్రాయాలు, ఏకాభిప్రాయం మేరకే ఈ నియామకం చేపట్టినట్లు చైర్మన్ దస్తగీర్ అధికారికంగా వెల్లడించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఎస్కే దస్తగీర్ మాట్లాడుతూ.. ప్రెస్ క్లబ్ అభివృద్ధికి, సభ్యుల సంక్షేమానికి శ్రీనివాసరావు నియామకం ఎంతగానో దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం నూతన ట్రెజరర్ చాడే శ్రీనివాసరావు మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఈ కీలక బాధ్యతను అప్పగించిన చైర్మన్‌కు, సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. క్లబ్ ఆర్థిక వ్యవహారాలను పారదర్శకంగా నిర్వహిస్తూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్లబ్ వైస్ చైర్మన్ మేకల ఉపేంద్ర, కార్యదర్శి నడ్డి సాయికుమార్, ప్రచార కార్యదర్శి ఎండీ సాలర్, కార్యవర్గ సభ్యులు ఎస్కే ఖాసీం, బేతి ఆనంద్, బొబ్బిలి రాకేష్, బొబ్బిలి శివాజీ, పండూరి కిరణ్, ఎస్కే ఇమ్రాన్ నజీర్, శిలారపు సతీష్, తాళ్ల సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వార్డ్ మెంబర్స్ ఫోరం అధ్యక్షుడిగా దారా రమేష్

టీ మీడియా, అక్టోబర్ 6,దమ్మపేట :
తెలంగాణ వార్డు మెంబర్స్ ఫోరం అధ్యక్షుడిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట నియోజకవర్గానికి చెందిన దారా రమేష్‌ను నియమించారు. ఈ మేరకు తెలంగాణ వార్డు మెంబర్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షురాలు నాగబెల్లి జ్యోతి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. వార్డు మెంబర్ల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తున్న దారా రమేష్ సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గ ఇన్‌చార్జిగా కూడా ఆయన బాధ్యతలు నిర్వహించనున్నారు. వార్డు మెంబర్ల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, స్థానిక సంస్థల్లో వార్డు మెంబర్ల పాత్రను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని దారా రమేష్ తెలిపారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఫోరం రాష్ట్ర



అధ్యక్షురాలు నాగబెల్లి జ్యోతి, జిల్లా నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వార్డు మెంబర్ల హక్కులు, సంక్షేమం కోసం కృషి చేస్తానని దారా రమేష్ తెలిపారు.

మానవత్వం చాటుకున్న గౌరీశెట్టి



టీ మీడియా, అక్టోబర్ 6, ఆళ్లపల్లి :
మండల కేంద్రమైన ఆళ్లపల్లి గ్రామానికి చెందిన సిపిఐ న్యూ డెమోక్రసీ నాయకుడు, బత్తిని సత్యం ఇటీవల క్యాన్సర్ వ్యాధితో పోరాడుతూ అకాల మరణం చెందడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ విషాద వార్త తెలుసుకున్న గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు సత్యం మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు .గౌరీశెట్టి శ్రీనివాసరావు బాధిత కుటుంబాన్ని కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని, ఎలాంటి అవసరం వచ్చినా ముందుంటామని భరోసా ఇచ్చారు. గ్రామ పెద్ద తరపున తక్షణ సహాయంగా ?10,000 (పది వేల రూపాయల) నగదు ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందించారు.ఈ కార్యక్రమంలో ఆళ్లపల్లి సర్పంచ్ వాసం సుష్మిత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వాసం శ్రీకాంత్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ అతహర్, తులం ముత్తిలింగం, శ్రీరామ్ సంపత్,గ్రామస్తులు పాల్గొన్నారు

డీఎస్పీగా ఉదయ పావని

టీ.మీడియా,అక్టోబర్6, చింతూరు:
పోలవరం జిల్లా రంపచోడవరం చింతూరు సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్‌గా కె. ఉదయ పావని పదవి బాధ్యతలను మంగళవారం స్వీకరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ పోలీస్ శాఖ సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.బాధ్యతలు స్వీకరించిన నూతన సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ కె. ఉదయ పావని ని,సి ఐ, గోపాలకృష్ణ, యస్, ఐ సంతోష్ కుమార్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.



మేజిస్ట్రేట్ కోర్ట్ ఏర్పాటు చేయాలని తీర్మానం



టీ.మీడియా,అక్టోబర్6 ,చింతూరు:
చింతూరులో డివిజన్ కేంద్రంగా ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్ట్, మొబైల్ కోర్ట్ ఎడిజీ కోర్ట్ ఏర్పాటు చేయాలని అన్ని రాజకీయ పార్టీలు తీర్మానించారు. మంగళవారం ఓ స్వచ్ఛంద సంస్థ భవనంలో రాజకీయ పార్టీలు సమావేశం ఏర్పాటు చేసుకొని ఈ తీర్మానం చేశారు. . ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నుండి మల్లెల వెంకటేశ్వరరావు సయ్యద్ ఆసిఫ్, జనసేన నుండి తీగల రవి, తీగల కవిత,బి సతీష్ కాంగ్రెస్ పార్టీ నుండి అహ్మదాలి, సిపిఎంపార్టీ నుండి రంజాన్, న్యాయవాదులు మోసం సంజీవ, ధర్ముల లక్ష్మీనారాయణ, న్యాయవాదుల సంఘం కన్వీనర్ ఇల్లా చిన్నారెడ్డి, సున్నం వెంకటరమణ, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఫిట్‌నెస్ (బ్రేక్)లు చేయాలి

⏭ ఆటో యూనియన్

టీ.మీడియా,అక్టోబర్6 ,చింతూరు:
చింతూరు ఏజెన్సీలోని ఆటోల ఫిట్‌నెస్ (బ్రేక్)పరీక్షలను చింతూరులోనే నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆటో యూనియన్ సభ్యులు కోరారు. నాలుగు మండలాల ఏజెన్సీ ప్రాంతానికి చింతూరు కేంద్రంగా ఉండగా, గత మూడు నెలలుగా స్కానర్ ద్వారా బ్రేక్ పరీక్షల కోసం రాజమండ్రి దగ్గర రాజనగరం వెళ్లాల్సి వస్తోందన్నారు. 100 వాహనాల్లో సుమారు 90 వాహనాలకు పరీక్షలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. దీనివలన ప్రభుత్వానికి ఆదాయం కోల్పవడంతో పాటు వాహనదారులు ఘాట్‌రోడ్ల ప్రయాణంతో సమయం, ఖర్చు, ఆదాయం కోల్పోతున్నామని పేర్కొన్నారు. రవాణాశాఖ మంత్రి, ఎమ్మెల్యేలు, కలెక్టర్, ఐటీడీఏ పీఓ స్పందించి చింతూరులోనే ఫిట్‌నెస్ యూనిట్‌ను కొనసాగించాలా చర్యలు తీసుకోవాలని కోరారు.



ఇందిరమ్మ ఇళ్ల ఆన్‌లైన్‌లో జాప్యం వద్దు

- పోషకాహారంతోనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం
- కారేపల్లిలో కలెక్టర్ దివాకర టీఎస్ విస్తృత పర్యటన

టీ మీడియా,అక్టోబర్6,సింగరేణి(కారేపల్లి):
ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన ఆన్‌లైన్ ప్రక్రియలో ఎలాంటి జాప్యానికి తావివ్వకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఆదేశించారు.లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా నిర్మాణాల పురోగతిని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు క్షేత్రస్థాయిలో పనులను వేగవంతం చేయాలని సూచించారు.మంగళవారం సింగరేణి మండలంలో కలెక్టర్ విస్తృతంగా పర్యటించి అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు.సింగరేణి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై కలెక్టర్ ప్రత్యేకంగా ఆరా తీశారు.హౌసింగ్ అధికారులు,పంచాయతీ కార్యదర్శులతో గ్రామాల వారీగా మంజూరైన ఇళ్లు,నిర్మాణాలు ఏ దశలో ఉన్నాయి,ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ తదితర అంశాలను సమీక్షించారు.నిర్మాణం జరిగినప్పటికీ ఆన్‌లైన్ నమోదు ఆలస్యం కావడం వల్ల లబ్ధిదారులకు ఇబ్బందులు ఎదురుకాకుండా చూడాలని సూచించారు.అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆదేశించారు. అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై అధికారులతో సమీక్షించి పలు సూచనలు చేశారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులకు సకాలంలో అందేలా అధికారులు



సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

పోషకాహారంతోనే ఆరోగ్యవంతమైన సమాజం

తొమ్మిదవ జాతీయ పోషణ మాసోత్సవాల్లో భాగంగా కామేపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోషకాహార పదార్థాల ప్రదర్శనను కలెక్టర్ సందర్శించారు.ప్రదర్శనలో ఉంచిన వివిధ రకాల పోషకాహార పదార్థాలను పరిశీలించి వాటి పోషక విలువలు,వినియోగం,తయారీ విధానంపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి పౌష్టికాహారం ఎంతో కీలకమన్నారు.చిన్నారులు,గర్భిణులు,బాలింతలకు సమతుల్యమైన,పోషక విలువలు కలిగిన ఆహారం అందించడం ద్వారా రక్తహీనత,పోషకాహార లోపం వంటి సమస్యలను అధిగమించవచ్చన్నారు.పోషకాహారం అనేది ఒక నెలకు పరిమితమైన కార్యక్రమంగా కాకుండా ప్రతి కుటుంబం రోజువారీ జీవితంలో భాగం చేసుకోవాల్సిన అలవాటుగా మారాలని పేర్కొన్నారు.గర్భధారణ సమయంలో తల్లి తీసుకునే ఆహారం ఆమె ఆరోగ్యంతో పాటు పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంపైనా ప్రభావం చూపుతుందని తెలిపారు.గర్భిణులు వైద్యులు,అంగన్‌వాడీ సిబ్బంది సూచనల మేరకు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడంతో పాటు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.బాలింతలు సైతం పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా తమ ఆరోగ్యంతో పాటు శిశువు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు.

ఆహార నాణ్యతపై రాజీ వద్దు

చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని ముందుగానే గుర్తించి అవసరమైన వారికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను కలెక్టర్



ఆదేశించారు.అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే ప్రతి చిన్నారికి నాణ్యమైన పౌష్టికాహారం,గుడ్లు సక్రమంగా అందుతున్నాయా లేదా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.ఆహార నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు

కేజీబీవీలో తనిఖీ

అనంతరం కేజీబీవీ విద్యాలయాన్ని కలెక్టర్ సందర్శించారు.విద్యాలయంలో చేపట్టిన నూతన భవన నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి సంబంధిత అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు.నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో నేరుగా మాట్లాడారు.పాఠ్యాంశాలకు సంబంధించిన ప్రశ్నలు అడిగి వారి విద్యా సామర్థ్యాలను తెలుసుకున్నారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారి అభ్యసన సామర్థ్యాలను మరింత పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.అనంతరం కంప్యూటర్ ల్యాబ్‌ను తనిఖీ చేసి విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా అందించాలని తెలిపారు.కలెక్టర్ పర్యటనలో మండల ప్రత్యేక అధికారి ఆలేటి ప్రమీల,తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు,ఎంపీడీవో బానోతు పద్మ, ఎంపీఓ మల్లెల అరవింద ప్రసాద్,సీడీపీవో కె.ఉమా,ఎంఈవో జయరాజు,ఇరిగేషన్ డీఈ డి.వెంకట్ నాయక్,ఐసీడీఎస్ అధికారులు,అంగన్‌వాడీ సిబ్బంది,వివిధ శాఖల అధికారులు,గర్భిణులు,బాలింతలు,చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

పార్కింగ్ స్థలం లేకుండా జరిమానాలా..?

- వైరా రోడ్డులో వాహనదారుల ఆగ్రహం

టీ మీడియా, అక్టోబర్ 6, ఖమ్మం:
నగరంలోని వైరా రోడ్డులో పార్కింగ్ సౌకర్యం కల్పించకుండా ట్రాఫిక్ పోలీసులు జరిమానాలు విధించడంపై వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సోమవారం వైరా రోడ్డులో టూ04ఖీజీ2839 నంబర్ గల కారుకు తప్పుడు పార్కింగ్ కింద రూ.1035 జరిమానా విధిస్తూ ఖవీవీ01జుజ262331751 నంబర్‌తో చలానా జారీ చేశారు. రద్దీగా ఉండే ఈ రోడ్డులో ఎక్కడా అధికారిక పార్కింగ్ జోన్ లేకపోవడం, ఎలాంటి హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.నిత్యం షాపింగ్,



వ్యాపారాల నిమిత్తం వందలాది మంది ఈ రోడ్డుకు వస్తుంటారు. పార్కింగ్ స్థలం లేక రోడ్డు పక్కన వాహనం ఆపితే చాలు ఫోటో తీసి చలానా వేస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. జరిమానా విధించే ముందు కనీసం పార్కింగ్ సౌకర్యం కల్పించాలని, స్పష్టమైన బోర్డులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. మున్సిపల్ కార్పొరేషన్, ట్రాఫిక్ పోలీస్ శాఖ సమన్వయంతో నగరంలో పార్కింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, అప్పటి వరకు జరిమానాలను నిలిపివేయాలని వాహనదారులు కోరుతున్నారు.

కోల్‌మైన్‌లో వోల్వో బోల్తా



- డ్రైవర్‌కు గాయాలు

టీ మీడియా, అక్టోబర్6, రుద్రంపూర్ :
సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని వెంకటేష్ ఖని కోల్‌మైన్‌లో మొదటి షిఫ్ట్‌లో డంప్‌యార్డ్ ఆర్ఎల్--710 వద్ద ఓవర్ బర్డెన్ మట్టిని తరలిస్తున్న వోల్వో వాహనం మంగళవారం ప్రమాదానికి గురైంది. డంపింగ్ యార్డ్ వద్ద మూల మలుపులో అతివేగంగా వెళ్లడం వల్లనే అదుపుతప్పి బోల్తా పడ్డట్టు తెలుస్తుంది. ఈ ఘటనలో డ్రైవర్‌కు గాయాలయ్యాయి. గాయపడిన డ్రైవర్‌ను తొలుత రుద్రంపూర్ డిస్పెన్సరీకి తరలించగా, యూనియన్ నాయకులు ఆందోళన వ్యక్తం చేయడంతో మెరుగైన వైద్యం కోసం సింగరేణి ప్రధాన ఆస్పత్రికి తరలించారు. కాగా డ్రైవర్‌కు అవసరమైన శిక్షణ, లైసెన్స్ ఉన్నాయా? అనే అంశాలపైనా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

దరఖాస్తులను గడువులోగా పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ అంకిత్

టీ మీడియా, అక్టోబర్6, కొత్తగూడెం:
ఆర్డీవో కార్యాలయం ను మంగళవారం జిల్లా కలెక్టర్ అంకిత్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జీవో నెంబర్ 76 కింద వచ్చిన దరఖాస్తుల పరిశీలన, స్క్రూటినీ, రికమండేషన్, డిమాండ్ నోటీసుల జారీ, చెల్లింపులపై కొత్తగూడెం ఆర్డీవో మధు, తహసీల్దార్ పుల్లయ్యతో సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు చేపట్టిన ప్రక్రియ, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.జీవో 76 కింద జిల్లాలో మొత్తం 4,031 దరఖాస్తులు ఉండగా, 2,267 దరఖాస్తులకు స్క్రూటినీ పూర్తయినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన దరఖాస్తులపై విచారణ, సంబంధిత రెవెన్యూ రికార్డుల పరిశీలన పూర్తి చేసి తదుపరి ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి దరఖాస్తు ఏ దశలో ఉందో స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు.ఇప్పటికే రికమండ్ చేసిన దరఖాస్తులను కూడా సంబంధిత రికార్డుల ఆధారంగా మరోసారి పరిశీలించి అర్హతలను ధ్రువీకరించాలని కలెక్టర్ తెలిపారు. గతంలో చేపట్టిన ఫస్ట్ ఫేజ్, సెకండ్ ఫేజ్ ప్రక్రియకు సంబంధించిన రికార్డులను పరిశీలించి, అధికారులు చేసిన విచారణ, సిఫారసులకు సంబంధించిన ఆధారాలను నిర్ధారించాలని ఆదేశించారు.ఇప్పటివరకు సుమారు 276 దరఖాస్తులకు డిమాండ్ నోటీసులు జారీ చేసినట్లు అధికారులు వివరించారు. డిమాండ్ నోటీసులు జారీ చేసిన దరఖాస్తులు, చెల్లింపులు చేసిన లబ్ధిదారులు, సేల్ ఆర్డర్లు



పూర్తయినవి, పట్టాలు జారీ అయిన కేసులను వేర్వేరుగా గుర్తించి పూర్తి వివరాలతో నివేదిక సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.కొత్తగూడెం, ఇల్లందు ప్రాంతాలకు సంబంధించిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తు ఎవరి వద్ద పెండింగ్‌లో ఉంది, విచారణ పూర్తయిందా, రికమండ్ చేశారా, డిమాండ్ నోటీసు జారీ చేశారా, చెల్లింపు జరిగిందా అనే వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. పాత, కొత్త దరఖాస్తులను నిబంధనల ప్రకారం పారదర్శకంగా పరిశీలించాలని ఆదేశించారు.ఇప్పటికే పరిశీలన పూర్తయిన దరఖాస్తులను తదుపరి దశకు పంపడంతో పాటు, మిగిలిన దరఖాస్తులపై విచారణను వేగవంతం చేసి పెండెన్సీని తగ్గించాలని కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. ప్రతి దరఖాస్తుకు సంబంధించిన రికార్డులను క్రమబద్ధీకరించి, భవిష్యత్తులో ఎటువంటి సందేహాలకు తావులేకుండా చర్యలను స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. అర్హులైన దరఖాస్తుదారులకు ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రక్రియను సకాలంలో పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు.

పెరుగుతున్న నకిలీ ఏజెంట్లు

- కేంద్రం హెచ్చరికలు బేఖాతరు

టీ మీడియా, అక్టోబర్ 6, హైదరాబాద్ బ్యూరో:
అధిక వేతనం, మంచి స్థిరమైన ఉపాధిపై ఆశతో విదేశాలకు వెళ్లాలనుకునే వారిని నకిలీ ఏజెంట్లు మోసగిస్తున్నారు. రెండు రాష్ట్రాల్లో ఇలాంటి బాధితుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. గతంలో అయితే కేవలం గల్ఫ్? దేశాలకు వెళ్లేవారు మాత్రమే మోసాల బారిన పడగా ఇటీవల రష్యా, ఆర్మేనియా, సెర్బియా, గ్రీస్?, ఇటలీ, లూథియానా, జర్మనీ, ఆస్ట్రేలియా, లావోస్?, మాల్టా, మయన్మార్?, కాంబోడియా, సింగపూర్?, ఇండోనేషియా, థాయిలాండ్? దేశాలకు పంపుతామంటూ ఏజెంట్లు మోసగిస్తున్నారు. పలువురిని సైబర్? నేరాల్లోనూ ఇరికిస్తున్నారు.2023–25 మధ్య కాలంలో విదేశీ ఉద్యోగాల పేరిట మోసగించారంటూ ఏపీ నుంచి 1495 తెలంగాణ నుంచి 339 ఫిర్యాదులు అందాయని, దేశంలోనే అత్యధిక ఫిర్యాదులు 38 శాతం ఏపి నుంచి టీజీ 4వ స్థానంలో ఉందని విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ ఇటీవల పార్లమెంటులో అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పడం పరిస్థితి తీవ్రతకు నిదర్శనం. ఇలా జాబ్? పేరుతో డబ్బులు వసూలు చేయడం, చెప్పిన ఉద్యోగానికి బదులు వేరి పని, సమయానికి జీతాలు చెల్లించకపోవడం, పాస్?పోర్టులు లాక్కోవడం, తప్పుడు ఉద్యోగ ఒప్పందాలు, నకిలీ వీసాలు, విజిటింగ్? వీసా, నకిలీ ఆఫర్? లెటర్లపై పంపడం, విదేశాలకు చేర్చాక ఇబ్బందుల్లోకి తోసేయడం వంటి ఘటనలు ఇటీవలి కాలంలో పెరుగుతున్నట్లు బాధితుల నుంచి ఫిర్యాదులు పెరుగుతున్నాయి.

వేల సంఖ్యలో నకిలీ ఏజెంట్లు

తెలంగాణలో లైసెన్సు కలిగిన ఏజెంట్లు కేవలం 104 మంది మాత్రమే ఉన్నారు. హైదరాబాద్?, రంగారెడ్డి, కరీంనగర్?, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, నిజామాబాద్?, కామారెడ్డి, నిర్మల్?, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో ప్రధాన ఆఫీస్?లతో సహా అనుబంధ కార్యాలయాలు ఏర్పాటు చేసుకున్నారు. అన్నీ కలిపి 150లోపు వరకుంటాయి. నకిలీ ఏజెంట్లు మాత్రం వేల సంఖ్యలో ఉన్నారు.2026లో సీబీఐ ఒక అంతర్జాతీయ నెట్?వర్క్?పై దర్యాప్తు చేసే క్రమంలో విదేశీ ఉద్యోగాల పేరిట ఇండియన్స్? మయన్మార్?, కాంబోడియా వంటి దేశాల్లోని సైబర్? నేరాల అడ్డాలకు తరలిస్తున్నట్టుగా తేల్చింది.

లైసెన్స్? లేని సంస్థలు మూసివేయాలి

విదేశాల్లో ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడుతున్న ఘటనలు పెరుగుతున్నాయని, సైబర్? మోసాల కేంద్రాల్లో బందీలుగా చేసే ఘటనలు పెరుగుతున్నాయని కేంద్ర హోం శాఖ వారం కిందట రాష్ట్రాలను, కేంద్రపాలిత ప్రాంతాలను హెచ్చరించింది. విదేశాంగ శాఖ పరిధిలోని వలసదారుల విభాగం నుంచి సరైన లైసెన్స్? లేకుండా పనిచేసే ఏజెన్సీలను, చట్టవిరుద్ధమైన మార్గాల్లో విదేశాలకు పంపించే



సంస్థలను తక్షణమే మూసివేయాలని సూచించింది. అయినా ఈ దిశగా ఎలాంటి చర్యలు లేవు.

రోడ్ సెక్షన్‌లో బాధితుడి నరకయాతన

ఒమన్?లో మున్సిపాలిటీ ఉద్యోగం, ఆకర్షణీయమైన జీతమంటూ నిర్మల్? జిల్లా ఖానాపూర్?కు చెందిన బోర్వంతుల నగేశ్?కు జగిత్యాలకు చెందిన ఏజెంట్? ఆశ చూపాడు. కమీషన్? తీసుకునీ మరీ పంపాడు. అక్కడి అధికారులు మున్సిపాలిటీలో కాకుండా రోడ్? సెక్షన్?లో పని చేయిస్తూ నరకం చూపిస్తున్నారని ఇటీవల బాధితుడు సెల్ఫీ వీడియో పంపాడు. తనలాగే జగిత్యాలకు చెందిన వందల సంఖ్యలో బాధితులు ఏజెంట్ల చేతిలో మోసపోయి ఒమన్?లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కాపాడాలంటూ వేడుకున్నాడు. మరో ఘటనలో ఒమన్? నుంచి తిరిగి వచ్చిన వారిలో కొందరు జగిత్యాల ఎస్పీకి ఏజెంట్?పై ఫిర్యాదు చేశారు.